# జడ్చర్ల లో కౌంటర్ ఎన్ కౌంటర్ గా వేడెక్కిన రాజకీయం

**మా ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి పై అసత్య ప్రచారం చేస్తే సహించం కాంగ్రెస్ పార్టీ నాయకులు బిఆర్ఎస్ నేతలకు హెచ్చరిక**

**జడ్చర్ల అభివృద్ధికి ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి అహర్నిశలు కృషి**

జడ్చర్ల, మే 11,వార్త నిర్భయం ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి పై బిఆర్ఎస్ నాయకులు అసత్య ప్రచారాలు చేస్తే సహించేది లేదని కాంగ్రెస్ పార్టీ నాయకులు హెచ్చరించారు.జడ్చర్ల మున్సిపాలిటీలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు సింగిల్ విండో చైర్మన్ సుదర్శన్ గౌడ్, నిత్యానందం, అశోక్ యాదవ్,మిడ్జిల్ మండల పార్టీ అధ్యక్షుడు అల్వాల్ రెడ్డి, యాదయ్య లు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు జడ్చర్ల నియోజకవర్గంలో గత బిఆర్ఎస్ పాలనలో జరిగిన అవినీతి, భూకబ్జా లు, అక్రమాలపై తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు.గత పది సంవత్సరాల పాలనలో జడ్చర్ల అభివృద్ధిని పూర్తిగా విస్మరించి, ప్రజలకు కనీస సౌకర్యాలు కూడా కల్పించలేదని ఆరోపించారు. ముఖ్యంగా మున్సిపాలిటీలో డ్రైనేజీ వ్యవస్థను కూడా పూర్తి చేయకుండా నిర్లక్ష్యం చేశారని మండిపడ్డారు.మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి మ ఆయన అనుచరులు కలిసి నియోజకవర్గంలో విచ్చలవిడిగా భూకబ్జాలు, భూ దందాలు నిర్వహించి పేద ప్రజలకు అన్యాయం చేశారని విమర్శించారు. మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి చేసిన తప్పిదాల కారణంగానే మార్కెట్‌కు చెందిన యాదగిరి అనే వ్యక్తి సస్పెండ్ అయ్యాడని పేర్కొన్నారు.గత ఎన్నికల సమయంలో మాజీ ముఖ్యమంత్రిని కలిసి నియోజకవర్గ అభివృద్ధి పనులకంటే రెండు పోలీస్ స్టేషన్లు కావాలని అడిగిన అసమర్థ మాజీ ఎమ్మెల్యే అని విమర్శించారు. జడ్చర్ల ప్రజల సమస్యలపై దృష్టి పెట్టకుండా స్వార్థ రాజకీయాలు మాత్రమే చేశారని అన్నారు.ప్రస్తుతం ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి జడ్చర్ల నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు అహర్నిశలు కృషి చేస్తున్నారని తెలిపారు. మున్సిపాలిటీలో నిధులు కేటాయించి రోడ్లు, డ్రైనేజీలు, కమ్యూనిటీ



హాళ్లు, దేవాలయాలు, ప్రజా సదుపాయాల అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నారని పేర్కొన్నారు. అదేవిధంగా విద్యా వ్యవస్థ బలోపేతం చేస్తూ, జడ్చర్ల నియోజకవర్గానికి త్రిబుల్ ఐటీ కళాశాల యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాల, నవోదయ విద్యాలయాలను మంజూరు చేసిన ఘనత మా ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి కి దక్కుతుందన్నారు.బిఆర్ఎస్ నాయకులు ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి గురించి ఇష్టం వచ్చినట్లు మాట్లాడడం మానుకోవాలని హెచ్చరించారు. రాబోయే రోజుల్లో మాజీ ఎమ్మెల్యే మరియు బిఆర్ఎస్ నాయకులు చేసిన అవినీతి బండారాన్ని ప్రజల ముందుంచేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు.చివరగా, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమం మరియు అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతోందని, జడ్చర్ల ప్రజలు కూడా అభివృద్ధికి సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ డైరెక్టర్ ఖాజా పాషా, మాలిక్ షాకిర్,శ్రీనివాసులు ,లక్ష్మమ్మ, నజీర్,ఖాయ్యుం, సుధాకర్ రెడ్డి,ఎర్ర ఆనంద్, భాస్కర్ రెడ్డి, తుంగ రఘు,శాగంటి రఘు,బాలు,హాఫిజ్, జగదీశ్వర్ చారి,కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ కుమారుడిని అరెస్ట్ చేయాలి

జడ్చర్ల ఎంఆర్ఓ కార్యాలయం ఎదుట ధర్నా చేసిన బిఆర్ఎస్ శ్రేణులు

జడ్చర్ల, మే11:వార్త నిర్భయం

కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి సాయి భగిరధ్ మైనర్ బాలిక అఘాయిత్యానికి పాల్పడ్డాడని పోక్సో కేసు నమోదు అయిన నేపథ్యంలో బండి సంజయ్ కుమారుడు సాయి భగిరధ్ ను అరెస్ట్ చేయకుండా పోలిసులు నిర్లక్ష్యాన్ని నిరసనగా జడ్చర్ల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో జడ్చర్ల ఎంఆర్ఓ కార్యాలయం ఎదుట బిఆర్ ఎస్ నాయకులు బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా మాజీ జడ్పీ వైస్ చైర్మన్ కోడుగల్ యాదయ్య మాట్లాడుతూ మైనర్ బాలిక పై అఘాయిత్యానికి పాల్పడ్డాడని బండి సాయి భగిరధ్ పోక్సో కేసు నమోదు చేసిన పోలీసులు అరెస్టు ఎందుకు చేయలేదని మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ కోడుగల్ యాదయ్య ప్రశ్నించారు.సామన్యులకు ఒక న్యాయం రాజకీయ నాయకులకు ఒక న్యాయమా అంటూ ఘాటుగా వ్యాఖ్యానించారు. వెంటనే బండి సంజయ్ ను కేంద్ర మంత్రి పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు.అనంతరం బండి సంజయ్ కుమారుడు సాయి భగిరధ్ ను వెంటనే అరెస్ట్ చేయాలని ఎంఆర్ఓ కార్యాలయంలో వినతి పత్రాన్ని సమర్పించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు రఘుపతి రెడ్డి, టౌన్



అధ్యక్షులు పిట్టల మురళి, మాజీ కౌన్సిలర్లు లత,దేవా, సతీష్, ఉమాశంకర్ గౌడ్,బుక్క మహేష్, నాయకులు కరాటే శ్రీను,ఈటే శ్రీను,బాలు, పార్వతమ్మ ,సోహేల్, రమేష్,చీకూరి శివకుమార్, తదితరులు పాల్గొన్నారు

# కేంద్ర మంత్రి బండి సంజయ్ తక్షణమే రాజీనామా చేయాలి : మాజీ మంత్రి డాక్టర్ సి లక్ష్మారెడ్డి డిమాండ్

**ఆయన కుమారుడి పై పోక్సో కేసు నమోదైతే పోలీసులు ఎందుకు అరెస్ట్ చేయట్లేదు**



జడ్చర్ల మే11 వార్త నిర్భయం

కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ కుమారుడు భగీరథ్ మైనర్ బాలికను అఘాయిత్యం చేసిన ఘటనలో పోలీసులు నిందితులపై చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని మాజీ మంత్రి డా.సి.లక్ష్మారెడ్డి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.సోమవారం విడుదల చేసిన ఓ ప్రకటనలో తెలిపిన వివరాల ప్రకారం పోక్సో కేసు నమోదై 48 గంటలు గడుస్తున్న భగీరథ్ ను అరెస్ట్ చేయకుండా కాపాడుతున్నారని మాజీ మంత్రి డాక్టర్ సి లక్ష్మారెడ్డి మండిపడ్డారు.ఈ ఘటనలో పోలీసులు నిష్పక్షపాతంగా విచారణ చేసి బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.పోక్సో కేసు నమోదైతే పేద ప్రజలకు ఒక న్యాయం,అధికారం లో ఉన్న వారికి మరొక న్యాయం ఉంటుందా అని అన్నారు.కుమారుడిని రక్షించేందుకు బాధిత కుటుంబాన్ని కేంద్రమంత్రి బండి సంజయ్ భయబ్రాంతులకు గురి చేస్తున్నారని బాధితులకు రక్షణ కల్పించాల్సిన అవసరం ఉందన్నారు.అధికార దుర్వినియోగానికి పాల్పడిన కేంద్రమంత్రి సంజయ్ వెంటనే తన పదవీకి తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.ఈ ఘటనపై హోం మంత్రిగా ఉన్న సీఎం రేవంత్ రెడ్డి తో సహా,మంత్రులు స్పందించడంలేదన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్, బీజేపీల మధ్య ఉన్న చీకటి ఒప్పందానికి, కుమ్మక్కు రాజకీయాలకు ఈ ఘటన నిదర్శనమన్నారు. న్యాయం కోసం బాధిత కుటుంబం మూడు నెలలుగా తిరుగుతుంటే ఈ రాష్ట్రంలో పట్టించుకునే వారు లేరని మాజీ మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు.పోలీసులు భగీరథ్ ను వెంటనే అరెస్ట్ చేసి బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని మాజీ మంత్రి డా.సి.లక్ష్మారెడ్డి డిమాండ్ చేశారు.

## బండి భగీరథ్ కేసుపై ప్రత్యేక దర్యాప్తు బృందాలు ఏర్పాటు చేయాలి:

**విచారణ వేగవంతం చేయాలని డీజీపీకి ఆదేశం.**

**ఫిర్యాదుపై ఆలస్యానికి కారణం అడిగిన ముఖ్యమంత్రి.**

**సీఎం రేవంత్ రెడ్డి.**



హైదరాబాద్, మే 11 (వార్త నిర్భయం) పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌లో బండి భగీరథ్‌పై నమోదైన కేసు విచారణను వేగవంతం చేయాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి రాష్ట్ర డీజీపీ సీవీ ఆనంద్‌ను ఆదేశించారు. కేసు దర్యాప్తును సమగ్రంగా నిర్వహించేందుకు ప్రత్యేక టీమ్‌లను ఏర్పాటు చేయాలని సూచించారు.ఈ నెల 8న ఫిర్యాదు అందినప్పటికీ ఇప్పటివరకు చర్యలు ఎందుకు తీసుకోలేదని ముఖ్యమంత్రి ప్రశ్నించారు. ఫిర్యాదులపై పోలీసులు వెంటనే స్పందించే విధంగా వ్యవహరించాలని స్పష్టం చేశారు.ప్రధానమంత్రి నరేంద్ర మోదీ హైదరాబాద్ పర్యటన నేపథ్యంలో పోలీసు సిబ్బంది భద్రతా ఏర్పాట్లలో నిమగ్నమై ఉన్న కారణంగా విచారణలో ఆలస్యం జరిగిందని డీజీపీ సీఎంకు వివరించారు.అయితే కేసు విచారణలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. తక్షణమే విచారణను ముమ్మరం చేసి, అన్ని కోణాల్లో సమగ్ర దర్యాప్తు చేపట్టాలని ఆదేశించారు. అవసరమైతే ప్రత్యేక దర్యాప్తు బృందాలను ఏర్పాటు చేసి, బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు.


# పంట ఆరబెట్టినచోట ఆగిన యువకుడి ప్రాణం

**ఏదుల రిజర్వాయర్ బ్రిడ్జిపై ఆరబోసిన మొక్కజొన్న తీరని విషాదని నింపింది**



ఏదుల మండలం మే 11( వార్త నిర్భయం )

ఏదుల మండల కేంద్రంలో జరిగిన శివారులోని పాలమూరు రంగారెడ్డి రిజర్వాయర్ బ్రిడ్జిపై ఆరబోసిన మొక్కజొన్న రాసి కిరోడ్డు కు అడ్డంగా ఉండడంతో యువకుడికి ప్రమాదానికి గురై మృతి చెందగా ఒక కుటుంబంలో తీరని విషాదం నింపింది సంఘటనకు సంబంధించి గ్రామస్తుల వివరాల ప్రకారం అనంతపూర్ గ్రామానికి చెందిన నరసింహ తన మొక్కజొన్న పంటను బ్రిడ్జిపై ఆరబోసుకొని అమ్మేందుకు రాసిగా పోసి వర్షానికి తడవకుండా దానిపై నల్లటి కవర్ కప్పి అది కాస్త గాలికి ఎగరకుండా దానిపై పెద్ద బండరాలను ఉంచాడు నల్ల కవర్ తో కప్పి ఉంచడంతో అది రోడ్డు అనుకొని ఆదివారం అర్ధరాత్రి ప్రయాణిస్తున్న ఏదుల గ్రామానికి చెందిన వీర పాగ కృష్ణ ప్రమాదానికి గురై అక్కడక్కడే దుర్మరణం చెందాడు కుటుంబానికి అండగా నిలిచే యువకుడు క్షణంలో ప్రాణాలు కోల్పోవడంతో గ్రామంలో విషాదఛాయలు ఆల్ముకున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో పంటలను రహదారులపై ఆరబెట్టడం కొత్త విషయం కాదు కానీ ఇప్పుడు అది ప్రాణాలను బలిగొంటున్న ప్రమాదకర అలవాటుగా మారుతుంది రాత్రి వేళలో వాహనాదారులకు కనిపించని విధంగా ధాన్యపు రాసులు వేయడం వాటిపై నల్ల కవర్ లు కప్పడం మరింత ప్రమాదం ఒకరి పంట కోసం ఇంకొకరి ప్రాణం పోవాలా అన్ని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం



చేస్తున్నారు రహదారులపై దాన్యపురాసులు వేయవద్దని ఇవి ప్రమాదాలకు నిలయాల అవుతున్నాయని చిట్టరీత్య నేరమని అధికారులు చెబుతున్న రైతులు వ్యాపారాలు పట్టించుకోవడం లేదు పంటను కాపాడే క్రమంలో ప్రాణాలను ప్రమాదంలోకి నెట్టడం ఎంతవరకు సమం జేసం అనే ప్రశ్న ఇప్పుడు తీవ్రంగా వినిపిస్తుంది ఈ విషయంపై గోపాల్పేట్ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని వివరాలను సేకరించారు

# జనుంపల్లిలో రెడ్డి సేవా సమితి భవనానికి భూమి పూజ.

**గ్రామాల్లో కమ్యూనిటీ అభివృద్ధి శుభసూచకం.**

**ప్రతి సంఘం బలోపేతానికి కృషి చేస్తానన్న వనపర్తి ఎమ్మెల్యే మెగారెడ్డి**



వనపర్తి బ్యూరో, మే 11 (వార్త నిర్భయం) పెబ్బేరు మండలం జనుంపల్లి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న రెడ్డి సేవా సమితి భవన నిర్మాణానికి వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి సోమవారం భూమి పూజ చేశారు.భూమి పూజ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట స్థానిక నాయకులు, రెడ్డి సేవా సమితి సభ్యులు, మహిళలు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాలలో కమ్యూనిటీ పరమైన అభివృద్ధి జరగడం శుభసూచకమని అన్నారు. గ్రామంలోని అన్ని సంఘాలు బలోపేతం అయినప్పుడే గ్రామం బలపడుతుందని అభిప్రాయపడ్డారు.గ్రామాల్లోని ప్రతి సంఘం అభివృద్ధి చెందాలని, అందుకు తాను ఎల్లవేళలా కృషి చేస్తానని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, రెడ్డి సేవా సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# ఆశ్రిత పెట్టుబడిదారీ విధానానికి వ్యతిరేకంగా పోరాటమే తక్షణ కర్తవ్యం.

**సీపీఐ ఎంఎల్ రెడ్ స్టార్ పార్వతీపురం జిల్లా ప్రథమ మహాసభ జయప్రదం.**

**ఫాసిస్ట్ పోకడలు, మత ఉన్మాదానికి వ్యతిరేకంగా ఐక్య పోరాటానికి పిలుపు.**

**మన్నవ హరిప్రసాద్**

పార్వతీపురం, మే 11 (వార్త నిర్భయం) ఆశ్రిత పెట్టుబడిదారీ విధానానికి వ్యతిరేకంగా పోరాటమే నేటి ప్రజల తక్షణ కర్తవ్యమని సీపీఐ ఎంఎల్ రెడ్ స్టార్ పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు కామ్రేడ్ మన్నవ హరిప్రసాద్ పిలుపునిచ్చారు.పార్వతీపురం మన్యం జిల్లా సీపీఐ ఎంఎల్ రెడ్ స్టార్ జిల్లా ప్రథమ మహాసభలకు ముఖ్య అతిథిగా హాజరైన సందర్భంగా ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. మహాసభ ప్రారంభ సూచికగా పార్టీ పతాకాన్ని జిల్లా కార్యదర్శి తోట జీవన్న ఆవిష్కరించారు. మార్క్సిజం, లెనినిజం, మావో ఆలోచనా విధానం వర్ధిల్లాలని, హిందూ మతోన్మాదం నశించాలని, ఆశ్రిత పెట్టుబడిదారీ విధానాన్ని తిప్పికొట్టాలని నినదించారు.దేశంలో ఆశ్రిత పెట్టుబడిదారీ విధానం, మత ఉన్మాదం, ఫాసిస్ట్ పోకడలను ప్రజలంతా ఐక్యంగా పోరాడి తిప్పికొట్టాలని మన్నవ హరిప్రసాద్ పిలుపునిచ్చారు. ప్రపంచంలోనే అతిపెద్ద ఫాసిస్ట్ సంస్థ అయిన ఆర్ఎస్ఎస్ ఉక్కుపిడికిలిలో భారతదేశం ఉన్న ఈ కీలక తరుణంలో పార్టీ మహాసభలు జరుగుతున్నాయని అన్నారు. దేశ వనరులు బీజేపీ ప్రభుత్వంతో సంబంధాలున్న బడా పెట్టుబడిదారుల నియంత్రణలోకి వెళ్లిపోయాయని విమర్శించారు.60 కోట్లకు పైగా ఉన్న శ్రామిక ప్రజలు అసంఘటిత రంగంలో తీవ్ర దోపిడీకి గురవుతున్నారని, ముస్లింలు, దళితులు, మహిళలు, అణచివేతకు గురైన అన్ని వర్గాలు వివక్ష ఎదుర్కొంటున్నాయని ఆయన తెలిపారు.




2014 నుండి సీపీఐ ఎంఎల్ రెడ్ స్టార్ పార్టీ మత మైనారిటీలు, దళితులు, గిరిజనులు, మహిళలతో కలిసి ఆర్ఎస్ఎస్ ఫాసిజానికి వ్యతిరేకంగా రాజీలేని పోరాటం చేస్తోందని అన్నారు. ఇప్పుడు పార్టీ 13వ కాంగ్రెస్ నిర్వహించాలని నిర్ణయించిందని, ొ×=, వాణిజ్య ఒప్పందాలు, నవ ఉదారవాద కార్పొరేటిజం, వీ+చీ=జు+ూ వదిలివేత వంటి అంశాలపై తీర్మానాలు చేస్తామని తెలిపారు.జిల్లా మహాసభ సందర్భంగా సీపీఐ మాజీ యువజన సంఘం నాయకులు బీ టీ నాయుడు, మహిళా సంఘం నాయకురాలు మండింగి కళ్యాణి, కళాసి నాయకులు మరడాన జగన్నాథం తదితరులను పార్టీలోకి ఆహ్వానించారు.మహాసభలో నూతన జిల్లా కార్యదర్శి వర్గం, జిల్లా కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. జిల్లా కార్యవర్గ సభ్యులు బొత్స మోహన్ రావు, గరుగుబిల్లి సూరయ్య, రమణ మూర్తి, జనార్దన్, సీతమ్మ, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

# బండి భగీరథ్ కేసుపై సిట్ ఏర్పాటు.

**మహిళా ఐపీఎస్ పర్యవేక్షణలో దర్యాప్తు**

**కీలక ఆధారాల సేకరణలో పోలీసులు.**

**సీఎం రేవంత్ సూచనల మేరకు నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం**



హైదరాబాద్, మే 11 (వార్త నిర్భయం) తెలంగాణ రాజకీయాల్లో సంచలనం రేపిన కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ కుమారుడికి సంబంధించిన కేసులో రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. కేసును సమగ్రంగా విచారించేందుకు ప్రత్యేక దర్యాప్తు బృందం సిట్‌ను ఏర్పాటు చేస్తూ తెలంగాణ డీజీపీ సీవీ ఆనంద్ ఆదేశాలు జారీ చేశారు. ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి సూచనల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు అధికార వర్గాల్లో చర్చ జరుగుతోంది కేసు సున్నితత్వాన్ని దృష్టిలో ఉంచుకుని దర్యాప్తును మహిళా ఐపీఎస్ అధికారిణి పర్యవేక్షణలో నిర్వహించాలని డీజీపీ నిర్ణయించినట్లు సమాచారం. బాధితురాలు బాలిక కావడం, కేసులో ఉన్న ఆరోపణల తీవ్రతను పరిగణనలోకి తీసుకుని విచారణలో ఎలాంటి లోపాలు చోటుచేసుకోకుండా అధికారులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకుంటున్నారు.ఇప్పటికే సిట్ బృందం కేసుకు సంబంధించిన కీలక ఆధారాల సేకరణ ప్రారంభించింది. బాధిత బాలిక స్టేట్‌మెంట్‌ను చట్టపరమైన నిబంధనల ప్రకారం పోలీసులు నమోదు చేశారు. ఈ ప్రకటన ఆధారంగా మరిన్ని కీలక విషయాలను వెలికితీసే దిశగా దర్యాప్తు కొనసాగుతోంది.విచారణలో భాగంగా సీసీటీవీ ఫుటేజీలు, కాల్ డేటా రికార్డులు, డిజిటల్ ఆధారాలను కూడా పోలీసులు పరిశీలించే అవకాశం ఉంది. కేసులో ఉన్న ప్రతి అంశాన్ని నిష్పక్షపాతంగా విచారించి నిజానిజాలు వెలికితీసేందుకు ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు చేపట్టినట్లు తెలుస్తోంది.ప్రస్తుతం ఈ వ్యవహారం రాజకీయ, సామాజిక వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది.

# పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే

**శ్రీరంగాపురం మండలం వెంకటాపురం గ్రామంలో సోమవారం నిర్వహించిన పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో వనపర్తి శాసనసభ్యులు గౌరవ శ్రీ తూడి మేఘారెడ్డి గారు పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి తన వంతుగా రూ 3 లక్షల రూపాయలను విరాళంగా అందించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల్లో నిర్వహించే ఎటువంటి పండుగలు గ్రామ ఐక్యతను చాటి చెబుతాయని ఇలాంటి పండుగలను పాల్గొనడం సంతోషి దాకమని ఎమ్మెల్యే పేర్కొన్నారుకార్యక్రమంలో పెబ్బేరు, శ్రీరంగాపురం మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు ఆలయ కమిటీ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు**



# పెద్దల ఒత్తిడితోనే కేసు ఆలస్యం..

**మైనర్‌పై అత్యాచార ఆరోపణలు..**

**బండి భగీరథ్‌ను వెంటనే అరెస్ట్ చేయండి!**

**రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు కుమ్మక్కై కేసు తొక్కిపెడుతున్నారు**

**న్యాయం జరిగే వరకు ఉద్యమం ఆపేది లేదని హెచ్చరిక.**

ఆత్మకూరు, మే 11 (వార్త నిర్భయం):కేంద్ర హోంశాఖ మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ్‌పై మైనర్ బాలికకు మత్తుమందు ఇచ్చి అత్యాచారం చేశారన్న ఆరోపణలు దుమారం రేపుతున్నాయి. ఫిర్యాదు చేసి మూడు రోజులు గడుస్తున్నా నిందితుడిని అరెస్ట్ చేయకపోవడంపై బీఆర్ఎస్ నాయకులు మండిపడ్డారు.బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు, మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి ఆదేశాలతో ఆత్మకూరులో బీఆర్ఎస్ మండల నాయకులు మీడియా ముందుకు వచ్చారు.బాధిత బాలిక బంధువులు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినా కేసు నమోదు చేయలేదని, నిందితుడిని పట్టుకోలేదని బీఆర్ఎస్ నాయకులు ఆరోపించారు. "రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు కుమ్మక్కై బండి భగీరథ్‌ను కాపాడే ప్రయత్నం చేస్తున్నాయి. పెద్దల ఒత్తిడితోనే పోలీసులు చేతులు కట్టుకుని కూర్చున్నార"ని మండల అధ్యక్షుడు ఎం. రవికుమార్ యాదవ్ మండిపడ్డారు.వెంటనే బండి భగీరథ్‌ను అరెస్ట్ చేసి ఫోక్సో కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. లేకపోతే బాధిత బాలికకు న్యాయం జరిగే వరకు



బీఆర్ఎస్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమం చేపడతామని హెచ్చరించారు."ఒక మైనర్ బాలికకు అన్యాయం జరిగితే చూస్తూ ఊరుకోం. అధికారమున్నా లేకపోయినా రోడ్డెక్కి పోరాడతాం" అని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు వీరేశలింగం.మాజీ ఎంపీపీ బంగారు శ్రీనివాసులు, మాజీ కౌన్సిలర్ మండ్ల రామకృష్ణ, మాజీ వార్డ్ మెంబర్ గద్దమీది శ్రీనివాసులు, నాయకులు ఆసిమ్, అజపాగ మాసన్న, రాజ్ కిరణ్, అజహర్ పాల్గొన్నారు.

# వరంగల్ పోచం మైదాన్‌లో ఫిట్‌నెస్ హబ్ ఓపెన్.

**మంత్రి కొండా సురేఖ చేతుల మీదుగా 'ఐరన్ జిమ్' ప్రారంభం**

**దర్గా పీఠాధిపతి ఉబేద్ బాబాతో కలిసి రిబ్బన్ కట్ చేసిన మంత్రి.**

**మహిళలకు ప్రత్యేక సౌకర్యాలతో ఆధునిక జిమ్.**



వరంగల్, మే 11 (వార్త నిర్భయం).వరంగల్ నగరంలోని పోచం మైదాన్ ప్రాంతంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఐరన్ జిమ్‌ను తెలంగాణ రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ప్రారంభించారు. హజ్రత్ సయ్యద్ మాషఖె రబ్బాని దర్గా పీఠాధిపతి ఉబేద్ బాబాతో కలిసి మంత్రి రిబ్బన్ కట్ చేసి జిమ్‌ను ప్రారంభించారవరంగల్



పోచం మైదాన్, రత్నా హోటల్ సమీపంలో ఏర్పాటు చేసిన ఈ అత్యాధునిక జిమ్ ప్రారంభోత్సవానికి ప్రజలు, యువత పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. కార్యక్రమ వాతావరణం ఉత్సాహంతో నిండిపోగా, నిర్వాహకుల కృషిని పాల్గొన్నవారు అభినందించారు.విశిష్ట అతిథుల హాజరు, ప్రార్థనలు, ఆదరణ ఈ రోజును చిరస్మరణీయం చేశాయని నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ సీనియర్ నేత నవీన్ రాజ్, ఎన్నారై ఇజాజ్ కూడా పాల్గొని నిర్వాహకులను ప్రోత్సహించారు.ఐరన్ జిమ్ యజమాని వహీద్ ఖాన్ స్వయంగా అనుభవజ్ఞుడైన జిమ్ ట్రైనర్ కావడం విశేషం. ఆయన మిస్టర్ తెలంగాణ బిరుదు కూడా కలిగి ఉన్నారు.జిమ్‌లో మహిళలు, పురుషులకు వేర్వేరు సౌకర్యాలు కల్పించామని, మహిళలు సురక్షితమైన, సౌకర్యవంతమైన వాతావరణంలో వ్యాయామం చేసేందుకు వీలుగా ఏర్పాట్లు చేశామని వహీద్ ఖాన్ తెలిపారు. శారీరక దృఢత్వాన్ని కోరుకునే వారికి నాణ్యమైన సౌకర్యాలు అందించడానికి ఆధునిక యంత్రాలు, శిక్షణ పొందిన సిబ్బంది అందుబాటులో ఉన్నారని పేర్కొన్నారు.కార్యక్రమం ముగింపులో నిర్వాహకులు పాల్గొన్న అతిథులు, ప్రముఖులు, పౌరులందరికీ కృతజ్ఞతలు తెలిపారు

# వెంకటాపురంలో పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట.

**రూ.3 లక్షలు విరాళమిచ్చిన ఎమ్మెల్యే మేఘారెడ్డి**

గ్రామ పండుగలు ఐక్యతకు ప్రతీక: ఎమ్మెల్యే

వనపర్తి బ్యూరో, మే 11 (వార్త నిర్భయం) వనపర్తి జిల్లా శ్రీరంగాపురం మండలం వెంకటాపురం గ్రామంలో సోమవారం జరిగిన పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.విగ్రహ ప్రతిష్ట సందర్భంగా ఆయన తన వంతుగా రూ.3 లక్షల విరాళాన్ని అందించారు. గ్రామస్తుల భక్తిశ్రద్ధలు, ఉత్సాహం మధ్య కార్యక్రమం వైభవంగా జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల్లో నిర్వహించే పండుగలు, ఉత్సవాలు గ్రామ ఐక్యతను చాటి చెబుతాయని అన్నారు. ఇలాంటి కార్యక్రమాల్లో పాల్గొనడం సంతోషంగా ఉందని పేర్కొన్నారు.గ్రామాల అభివృద్ధితో పాటు సాంస్కృతిక, ఆధ్యాత్మిక కార్యక్రమాలకు తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.కార్యక్రమంలో పెబ్బేరు, శ్రీరంగాపురం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు, ఆలయ కమిటీ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజావాణి అర్జీల పరిష్కారానికి వెంటనే చర్యలు చేపట్టాలి.

**హనుమకొండ కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణికి 126 అర్జీలు.**

**పాత, నూతన పోర్టల్‌లో నమోదైన దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని ఆదేశం.**

**జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి.**

హనుమకొండ, ప్రతినిధి మే 11 (వార్త నిర్భయం) ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన పెండింగ్ అర్జీలను త్వరగా పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి అధికారులను ఆదేశించారు.సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాలులో జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. రవి, జిల్లా రెవెన్యూ అధికారి కె. శ్రీనివాస్, జిల్లా అధికారులతో కలిసి కలెక్టర్ ప్రజావాణి నిర్వహించారు.ఈ సందర్భంగా రెవెన్యూ, వైద్య ఆరోగ్య, మున్సిపల్, ఎక్సైజ్, ఇతర శాఖలకు సంబంధించి ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోరుతూ కలెక్టర్‌కు 126 అర్జీలను అందజేశారు. కలెక్టర్ అర్జీలను స్వీకరించి వాటి పరిష్కారానికి వెంటనే చర్యలు చేపట్టాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ప్రజావాణిలో వచ్చిన అర్జీల పరిష్కారంపై ధర్మసాగర్, శాయంపేట, ఐనవోలు మండలాల తహసిల్దార్లతో కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన అర్జీలను పాత పోర్టల్‌లో నమోదు చేశామని, వాటిని సంబంధిత శాఖల అధికారులు వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ సూచించారు. ప్రస్తుతం వస్తున్న దరఖాస్తులు నూతన ప్రజావాణి పోర్టల్‌లో



నమోదవుతున్నాయని, వాటిని ఎప్పటికప్పుడు పరిష్కరించేలా చూడాలన్నారు. నూతన ప్రజావాణి పోర్టల్ వివరాలను ఈడియం శ్రీధర్ అధికారులకు వివరించారు.గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ సేవల పోర్టల్ గురించి సీఎంహెచ్‌వో డాక్టర్ రాజారెడ్డి అధికారులకు వివరించారు ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో శేషాద్రి, డీఆర్డీవో మేన శ్రీను, వివిధ శాఖల జిల్లా అధికారులు, తహసిల్దార్లు పాల్గొన్నారు

# బీఆర్ఎస్ కార్యకర్తల కష్టం వృథా కాదు..

**తగిన గుర్తింపు ఇస్తాం.**

**గౌతమ్ నగర్ డివిజన్‌లో బీఆర్ఎస్ విస్తృతస్థాయి సమావేశం.**

**నూతన కమిటీ ఏర్పాటుకు దరఖాస్తులు ఆహ్వానం.**

**ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి.**

మల్కాజిగిరి, మే 11 (వార్త నిర్భయం) బీఆర్ఎస్ పార్టీ కోసం కష్టపడి పనిచేసిన ప్రతి కార్యకర్తకు తగిన గుర్తింపు లభిస్తుందని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి స్పష్టం చేశారు.గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని గోపాల్ నగర్ కమ్యూనిటీ హాల్లో నిర్వహించిన బీఆర్ఎస్ పార్టీ విస్తృతస్థాయి సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. మల్కాజిగిరి నియోజకవర్గంలోని అన్ని డివిజన్లలో బీఆర్ఎస్ పార్టీ నూతన కమిటీల ఏర్పాటుకు కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. గౌతమ్ నగర్ డివిజన్ నాయకులు, కార్యకర్తలు కమిటీ




ఏర్పాట్లకు దరఖాస్తులు చేసుకోవాలని కోరారు.పార్టీ బలోపేతానికి క్షేత్రస్థాయిలో పనిచేసిన కార్యకర్తల సేవలను గుర్తించి, వారికి ప్రాధాన్యత ఇస్తామని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ నంది కంటి శ్రీధర్, గౌతమ్ నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ మేకల సునీత రామ్ యాదవ్, మేకల రాము యాదవ్ పాల్గొన్నారు.మల్కాజిగిరి నియోజకవర్గ కమిటీ ప్రతినిధులు జేపీసీ వెంకన్న, మహమ్మద్ ఖలీల్, రావుల అంజయ్య, పరశురాంరెడ్డి, వీరేశం యాదవ్, బైరు అనిల్, కృష్ణ గౌడ్, సిద్ధిరాములు, రామచర్ల నర్సింగ్, మర్రి శీను, హబీబ్, సిహెచ్ వెంకట్, భరత్, సిద్ధులు, సుధామ తదితరులు పాల్గొన్నారు

**స్వయం ఉపాధి దిశగా చేయూతనిచ్చిన జకాత్ సెంటర్ ఇండియా**

**వరంగల్‌లో జకాత్ సెంటర్ ఇండియా ఆధ్వర్యంలో .. 21 మందికి రూ.18 లక్షల చెక్కులు, మహిళలకు కుట్టు మిషన్ల పంపిణీ**

**మౌలానా హమీద్ మొహమ్మద్ ఖాన్ ముఖ్య అతిథిగా హాజరు**







వరంగల్ ప్రతినిధి, మే 11 (వార్త నిర్భయం) జకాత్ సెంటర్ ఇండియా వరంగల్ యూనిట్ ఆధ్వర్యంలో ఎల్‌బీ నగర్ ఏ వన్ కన్వెన్షన్ హాల్‌లో భారీ సహాయ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. జకాత్ సెంటర్ ఇండియా వరంగల్ యూనిట్ అధ్యక్షుడు ఖవాజా నజాముద్దీన్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమం పవిత్ర ఖురాన్ పఠనంతో ప్రారంభమైంది.ఈ సందర్భంగా ఖవాజా నజాముద్దీన్ మాట్లాడుతూ రంజాన్ మాసంలో దాతలు అందించిన జకాత్ ద్వారా సుమారు రూ.12 లక్షలు సేకరించామని తెలిపారు. ఈ సొమ్మును అర్హులైన లబ్ధిదారులకు అందజేస్తున్నామని చెప్పారు.జకాత్ సెంటర్ ఇండియా సెక్రటరీ మౌలానా హమీద్ మొహమ్మద్ ఖాన్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఇస్లామిక్ పాఠ్యాంశాల్లో జకాత్ ముఖ్య భాగమని పేర్కొన్నారు. ముస్లింలను స్వయం సమృద్ధి దిశగా నడిపించడమే జకాత్ ముఖ్య ఉద్దేశమని అన్నారు. దేశవ్యాప్తంగా ఇప్పటివరకు 30 నగరాల్లో జకాత్ సెంటర్ ఇండియాను ఏర్పాటు చేశామని తెలిపారు.కార్యక్రమంలో భాగంగా వివిధ వ్యాపారాలు చేసుకుంటున్న 21 మంది లబ్ధిదారులకు రూ.18 లక్షల విలువైన చెక్కులను పంపిణీ చేశారు. అదేవిధంగా మహిళలకు కుట్టు మిషన్లను అందజేసి స్వయం ఉపాధికి చేయూతనిచ్చారు. ఫసీహుద్దీన్ ఖాస్మీ, మౌలానా ఇద్రీస్ అలీ ఎజాజ్ బియాబానీ మాట్లాడుతూ జకాత్ చెల్లించడం వల్ల దురాశ, పోగు చేసే మనస్తత్వం తొలగిపోతుందని తెలిపారు. జకాత్ సెంటర్ కేవలం తక్షణ సహాయమే కాకుండా నైపుణ్యాభివృద్ధి, విద్య, ఆరోగ్యం, వ్యవస్థాపకత ద్వారా దీర్ఘకాలిక మార్పు తెచ్చేలా కృషి చేస్తోందని వివరించారు.సయ్యద్ దస్తగీర్ ప్రార్థనలు చేయగా, మహమ్మద్ అబ్దుల్లా ఖాజాన్ కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ మెహమూద్, ముహమ్మద్ అబ్దుల్ సత్తార్, ముహమ్మద్ వైద్, ఖలీద్ సయీద్, మీర్జా హుస్సేనీ బేగ్, మెహబూబ్ పాషా, ఎంఏ నయీమ్, ముహమ్మద్ అబ్దుల్ రహీమ్ మర్చంట్ అసోసియేషన్, సయ్యద్ అహ్మద్, మౌలానా ఎజాజ్ ముహమ్మద్‌తో పాటు పెద్ద సంఖ్యలో మహిళలు, పురుషులు పాల్గొన్నారు.

## బండి సంజయ్ రాజీనామా చేయాలి..

## బండి భగీరథ్ పోక్సో కేసుపై ఉవ్వెత్తున నిరసన.

**బాధితురాలికి న్యాయం జరిగే వరకు పోరాడతామని హెచ్చరిక.**




వనపర్తి లో ఎస్ ఎస్ యు ఐ గర్జన.

వనపర్తి బ్యూరో, మే 11 (వార్త నిర్భయం) కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ్‌పై నమోదైన పోక్సో కేసును నిరసిస్తూ వనపర్తి జిల్లా కేంద్రంలో ఎన్ ఎస్ యు ఐ ఆధ్వర్యంలో భారీ నిరసన చేపట్టారు.ఖాజజ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర అధ్యక్షుడు యడవల్లి వెంకటస్వామి పిలుపు మేరకు ఎన్ ఎస్ యు ఐ జిల్లా నాయకుడు బి. శ్రీకాంత్ ఆధ్వర్యంలో ఈ నిరసన జరిగింది.ఒక మైనర్ బాలికపై అఘాయిత్యానికి పాల్పడిన నిందితుడు ఎంతటి వారైనా సరే చట్టం ముందు మోకరిల్లాల్సిందేనని ఎన్ ఎస్ యు ఐ నాయకులు హెచ్చరించారు. రాజకీయ పలుకుబడితో కేసును నీరుగార్చే ప్రయత్నం చేస్తే సహించేది లేదని స్పష్టం చేశారు."బేటీ బచావో -- బేటీ పడావో" అని ప్రగల్భాలు పలికే బీజేపీ నాయకులు, తమ స్వంత ఇంట్లోనే మహిళల భద్రత గాలికి వదిలేశారని మండిపడ్డారు. బాధితురాలికి న్యాయం జరగాలంటే బండి సంజయ్ తక్షణమే మంత్రి పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.ఈ కేసులో ఎటువంటి రాజకీయ ప్రమేయం లేకుండా నిష్పక్షపాతంగా విచారణ జరిపి నిందితుడికి కఠినమైన శిక్ష పడేలా చూడాలని డిమాండ్ చేస్తూ వనపర్తి వీధుల్లో నిరసన హోరు వినిపించారు."అధికార గర్వంతో ఆడబిడ్డల ఆత్మగౌరవంతో ఆడుకుంటే చూస్తూ ఊరుకోం. చట్టం తన పని తాను చేయాలి, బాధితురాలికి సంపూర్ణ న్యాయం కలగాలి" అని నాయకులు నినదించారు.ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ యు ఐ జిల్లా నాయకులు బి. శ్రీకాంత్, అనిల్, శివ, అబ్రార్, రఫీక్, నరేష్, కార్తీక్, రాజు, భాను, శివాజీ, పవన్ తదితరులు పాల్గొన్నారు.

## ఏదులలో రేపు హనుమాన్ ఇరుముడి కార్యక్రమం

**హనుమాన్ పీఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ జయరాం స్వామి ఆధ్వరంలో ఇరుముడి కార్యక్రమం**



ఏదుల మండలం మే 11( వార్త నిర్భయం )

ఏదుల మండల కేంద్రంలో జరుగుతున్న మాల విరమణ రేపు ఇరుముడి భారీ ఎత్తున భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని ఇరుముడి కార్యక్రమం జరుగుతుంది కాబట్టి



భజన కోలాటం ఊరేగింపు కార్యక్రమాలు నిర్వహించి నట్లు ఎర్రగట్టు వీరాం జనేయ స్వామి ఆలయ ధర్మ కర్త మొగిలి మశన్న అర్చ కులు లక్ష్మీకాంత ఆచా ర్యులు తెలిపారు ఉదయం రావిచెట్టు హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు సాయంత్రం ఇరుముడితో హరి భజనలు కీర్తనలు చేస్తూ ఊరేగింపు ఎర్రగట్టు వీరాంజనేయ స్వామి సన్నిధి కిస్వాములు ఇరుముడి కట్టుకొని కింది దేవాలయంలో నుంచి ఎర్రగుట్ట పైకి భక్త బృందంతో పలకల భజనతో బొడ్డెమ్మలతో కోలాటలతో పాదయాత్ర చేసుకుంటూ ఘనంగా ఎర్రగుట్టపైకి చేరుకుంటారు ఆలయ కమిటీ తరఫునుంచి పేరుపేరునా భక్తులు రావాలని మా యొక్క విజ్ఞప్తి